www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

అక్షరనిజం నగరనిజం · తెలుగు దిన పత్రిక · www.nagaranijam.com

| సంపుటి : 13 | సంచిక : 265 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 14, ఆదివారం,డిసెంబర్,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 265 | Rangareddy | Editor : Yela.Purushotham | 14, Sunday, December, 2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad



నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

NN TV TELANGANA నగర నిజం


# నగరనిజం

# జిల్లా అనుబంధం

## ప్రజా సమస్యలపై పోరాడే...సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించండి

- పోల్కంపల్లి 1వ వార్డు మెంబర్ అభ్యర్థి కరుణాకర్ రెడ్డిని ఆశీర్వదించండిసీపీఐ(ఎం) పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పి.జగన్



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 13 ( నగరనిజం ) : నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి.జగన్ అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ, సీపీఐ(ఎం) పార్టీల మద్దతుతో పోల్కంపల్లి గ్రామ 1వ వార్డు మెంబర్ గా పోటీ చేస్తున్న అభ్యర్థి మాడుగుల కరుణాకర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థితో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ... అనునిత్యం ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) 1వ వార్డు మెంబర్ అభ్యర్థి మాడుగుల కరుణాకర్ రెడ్డిని గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్న వెంటనే స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం గ్రామ అభివృద్ధి కోసం పార్టీ పనిచేస్తుందని అన్నారు. ప్రజల మధ్యన ఉండి ప్రజల కోసం పనిచేసే సీపీఐ(ఎం) అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అవకాశవాదుల ప్రలోభాలకు ఓటర్లు లొంగద్దన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిని, కొట్లాడే వారికే పట్టం కట్టాలని కోరారు. కేవలం ఎన్నికలప్పుడు వచ్చే బీఆర్ఎస్, బీజేపీ నాయకుల జూట మాటలను నమ్మొద్దన్నారు. నిరంతరం ప్రజల కష్ట,సుఖాలలో పాలుపంచుకుంటున్న సీపీఐ(ఎం) నాయకులను ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. పోల్కంపల్లి గ్రామ 1వ వార్డు మెంబర్ సీపీఐ(ఎం) అభ్యర్థి మాడుగుల కరుణాకర్ రెడ్డిని గ్యాస్ పొయ్యి మీద అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను ఆయన కోరారు. అనంతరం 1వ వార్డు మెంబర్ అభ్యర్థి మాడుగుల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. తనను ఆశీర్వదిస్తే.. గ్రామ ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తానని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఆమనగంటి వెంకటేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేట మండలంలో సర్పంచి పోటీలో ఢీకొంటున్న యువతరం

- పార్టీల ప్రమేయం లేకుండానే అభ్యర్థులకు ఓటర్ల మద్దతు
- పోటా పోటీగా ప్రచారాలు పోలింగ్కు సిద్ధమైన రామాయంపేట మండలం
- మెదక్ ఆర్డీవో సమీక్ష పోలింగ్ కేంద్రాల సందర్శన,,,,,, 16 గ్రామపంచాయతీల ప్రాంతాలకు తరలి వెళ్లిన పోలింగ్ సిబ్బంది




మెదక్ బ్యూరో: రామాయంపేట డిసెంబర్ 13,రామాయంపేట మండలంలోని 16 గ్రామపంచాయతీలో ఎక్కువ శాతం లో యువతరం అభ్యర్థులు ఏమాహేమీలైన అనుభవ అభ్యర్థులతో పోటీ పడుతున్నారు ప్రచారంలో దూసుకు వెళ్లడమే కాకుండా వినూత్న రీతిలో ఓటర్లను ప్రభావితం చేశారు దంతపల్లి కిషన్ తండా పర్వతాపూర్ కాట్రియాల్ లక్ష్మాపూర్ ప్రగతి ధర్మారం కోనాపూర్ ఆర్ వెంకటాపూర్ అక్కన్నపేట గ్రామ పంచాయతీల్లో యువకుల పోటీ దీటుగా అనుభవం గల అభ్యర్థులను ఢీకొంటున్నారు.గెలుపు ఓటములకు నిర్ణయించే యువత ప్రచారం జోరుగా కొనసాగింది.ముఖ్యంగా కోనాపూర్ లో ప్రగతి ధర్మారం దంతపల్లి గ్రామపంచాయతీలో యువకులు బాగా వేసే ఆస్కారం ఉందని పరిశీలకులు అంటున్నారు. పార్టీల ప్రమేయం లేకుండా ఓటర్లు కూడా తమకు నచ్చిన అభ్యర్థికి మద్దతు ప్రకటిస్తున్నారు.కొన్ని గ్రామపంచాయతీలో ఇండిపెండెంట్ అభ్యర్థులకు పట్టం కట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అని పరిశీలకులు అంటున్నారు.నేడు జరిగే పోలింగ్ కోసం గ్రామపంచాయతీలకు పోలింగ్ సిబ్బందిని సామాగ్రిని బ్యాలెట్ బాక్సుల ను బస్సుల్లో ఆయా గ్రామపంచాయతీలకు తరలించారు మెదక్ ఆడియోమెదక్ ఆర్డిఓ రమాదేవి ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష జరిపి ఆయా ప్రాంతాలకు తరలించారు. రామాయంపేట తాసిల్దార్ రజనీ కుమారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి జరగాలంటే మీసాల రేణుక ఎల్లేష్ ను గెలిపించాలి

- మీసాల రేణుక ఎల్లేష్ కు సంపూర్ణ మద్దతు.
- కిరణ్ గుంటి- ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మేంబర్,
- కాశపోగు జాన్ - దళిత జర్నలిస్ట్ ఫోరం కమిటీ.



నగర నిజం, వీపనగండ్ల, డిసెంబర్ 13: వీపనగండ్ల గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీసాల రేణుక ఎల్లేష్ ను గెలిపిస్తే రాష్ట్ర మంత్రులు, ఉన్నత అధికారుల సహకారంతో వీపనగండ్ల గ్రామానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి, అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( ఎఫ్.సి.ఐ ) కన్సల్టేటివ్ సెంట్రల్ కమిటీ సభ్యులు కిరణ్ గుంటి, దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ లు అన్నారు. శుక్రవారం వీపనగండ్ల గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీసాల రేణుక ఎల్లేష్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. హ్యాండ్ బ్యాగ్ గుర్తుపై ఓటు వేసి మీసాల రేణుకను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా మీసాల రేణుక ఎల్లేష్ ను గెలిపిస్తే రాష్ట్ర అన్ని శాఖల మంత్రులు, అధికారులతో సమన్వయం చేసుకొని వీపనగండ్ల గ్రామానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకువచ్చి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి సహకరిస్తామని పేర్కొన్నారు. గ్రామంలో వివిధ వార్డులలో ఎన్నికల ప్రచారంలో ప్రజల సంపూర్ణంగా మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సర్పంచులకు ఘన సన్మానం



షాద్ నగర్, 13 డిసెంబర్ (నగర నిజం) :ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంఘాల షాద్‌నగర్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన నూతన సర్పంచులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గం కొత్తూరు మండలం గూడూరు గ్రామ సర్పంచిగా ఎన్నికైన ఉప్పల దయానంద్ గుప్తా, ఫరూక్‌నగర్ మండలం భీమారం గ్రామ సర్పంచిగా ఎన్నికైన ఎలుకుర్తి గీత వీరేశం గుప్తాలను పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శాలువాలు, జ్ఞాపక చిహ్నాలతో సత్కరించారు.పట్టణ అధ్యక్షుడు మలిపెద్ది శ్రీనివాస గుప్తా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని సంఘ నాయకులు సర్పంచులను కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం షాద్‌నగర్ కార్యదర్శి గందే శంకర్, కోశాధికారి పోల శశిధర్, మాజీ అధ్యక్షులు యంసాని శ్రీనివాస్, పెద్ది రామ్మోహన్, తాటి విజయ్ కుమార్, ఉప్పల శివ, దండు రామ్మోహన్, అవోపా రంగారెడ్డి జిల్లా సౌత్ శాఖ అధ్యక్షుడు తాటి రామచంద్రుడు, అవోపా జిల్లా కార్యదర్శి జి బాల రాజేష్, కోశాధికారి గుడిపల్లి వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెండ్యాల జగదీశ్వర్, అవోపా జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పెండ్యాల నీరజ, కార్యదర్శి తాటి సుమలత, వాసవి క్లబ్ అధ్యక్షుడు కల్వ మాణిక్యం, మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీలతతో పాటు ఆయా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## హరిహరసుతుడి కృపతో అందరికీ మేలు

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డితులేకలాన్ లో వైభవంగా అయ్యప్ప స్వామి పదునెట్టాంబడి పూజ



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 13 ( నగరనిజం ) : హరిహర సుతుడు అయ్యప్ప స్వామి కృపతో ప్రజలందరికీ మేలు జరగాలని జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆకాంక్షించారు. ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ గ్రామంలో సుర్వి జనార్దన్ గౌడ్ గురుస్వామి 18వ మెట్టు మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప మాల దరించిన స్వాములు 45 రోజుల కఠిన దీక్షతో పవిత్రంగా పూజలు నిర్వహిస్తున్నారని, దీంతో గ్రామాలు భక్తి పారవశ్యంలో ఉన్నాయని చెప్పారు. స్వామి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని భగవంతుడిని వేడుకున్నానని అన్నారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, దనరాజు గురుస్వామి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బుగ్గరాములు, సర్పంచ్ అభ్యర్థి సామ అశ్వినీ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు బీరప్ప, యాదగిరి, సాయిలు గౌడ్, వెంకటేశ్ గౌడ్, జంగయ్య గౌడ్, భాస్కర్ గౌడ్, శ్రీశైలం గౌడ్, పాండు గౌడ్, మల్లేష్ గౌడ్, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## లాలాగూడ శేష పహాడ్‌లో నూతన కరెంటు స్తంభాల ఏర్పాటులాలాగూడ



శేష పహాడ్, 13, డిసెంబర్, (నగర నిజం) :సికింద్రాబాద్ నియోజకవర్గంలోని అడ్డగుట్ట డివిజన్ పరిధిలోని లాలాగూడ శేష పహాడ్ ప్రాంతంలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే కాంటెస్ట్ ఇంచార్జ్ అదం సంతోష్ కుమార్ నేతృత్వంలో నూతన కరెంటు స్తంభాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. విద్యుత్ సరఫరా మెరుగుపడేలా అవసరమైన చర్యలు కొనసాగుతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట డివిజన్ ఇంచార్జ్ అదం భరత్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ నజీర్ నిస్సార్, కేబుల్ ప్రతినిధులు, సీనియర్ నాయకులు, విద్యుత్ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ఇటువంటి అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్తామని నాయకులు తెలిపారు.

# గుంతపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విస్తృత ఇంటింటి ప్రచారంకాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కరిమెల వరలక్ష్మీ వెంకటేష్




అబ్దుల్లాపూర్మెట్ మండలం, గుంతపల్లి, 13 డిసెంబర్, (నగర నిజం) :అబ్దుల్లాపూర్మెట్ మండలం గుంతపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కరిమెల వరలక్ష్మీ వెంకటేష్ ఉంగరం గుర్తుపై గ్రామంలో విస్తృత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ నెల 17వ తేదీన జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఆమె ప్రజలను కోరారు.ప్రచార సమయంలో ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టే కార్యక్రమాలను వివరించారు. ప్రజల మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. మహిళలు, యువతకు అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.అనంతరం ఆమె మాట్లాడుతూ గుంతపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందితే గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని వెల్లడించారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అవుషాపూర్ భారీ చోరీ



ఘట్కేసర్ డిసెంబర్ 13 (నగర నిజం ప్రతినిధి) అవుషాపూర్ గ్రామానికి చెందిన కేతావత్ శంకర్ ఇంట్లో దొంగతనం జరిగింది కూతురు సర్పంచ్ ఎన్నికల ప్రచారానికి వారు నాగర్ కర్నూల్ జిల్లాకు వెళ్లారు ఉదయం ఇంటికి వచ్చి చూడగా ఇంట్లోని బంగారం తగ్గదు అపహరణకు గురయ్యాయి గుర్తించారు వారి పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని క్లూస్ టీం సహాయంతో దర్యాప్తు చేస్తున్నారు

# పెద్దతూప్ర ఎన్నికల్లో చక్రం తిప్పిన డాక్టర్ రామరాజుడాక్టర్

**• రామ రాజ్ ఎంట్రీ తో తారు మారైన ఫలితంఓటుకు 10 వేలు చెల్లించినా కనికరించని ఓటర్లు..**

రాజేంద్రనగర్,డిసెంబర్ 13(నగరనిజం ప్రతినిధి):అతను ఓ సాధారణ డాక్టర్.... ఏదైనా వ్యాధితో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడం అతని దినచర్య. కానీ రోగికి ప్రాణం పోసే ఆ డాక్టర్ ఎంట్రీ తో పంచాయతీ పోరులో రిజల్ట్ తారు మారు అయ్యింది. నమ్మ బుద్ధి కావడం లేదా....? కానీ నమ్మి తీరాల్సిందే. ఎందుకంటే ఇది నమ్మి తీరాల్సిన నిజం కాబట్టి. వివరాల్లోకి వెళితే ..... రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్దతూప్ర గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ దుద్యాల రామర రాజ్ లిమ్స్ ఆసుపత్రుల అధినేత. శంషాబాద్ తో పాటు రంగారెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల్లో లిమ్స్ ఆసుపత్రుల బ్రాంచులను ప్రారంభించిన ఆయన... అందరికీ ఒక మంచి డాక్టర్ గా సుపరిచితుడు. అయితే డాక్టర్ రామరాజ్ సోదరుడైన దిద్యాల శ్రీనివాస్ ప్రస్తుతం బీ పార్టీలో క్రియాశీలక నేతగా కొనసాగుతున్నారు. దిద్యాల శ్రీనివాస్ సతీమణి జయమ్మ ప్రస్తుతం శంషాబాద్ సిట్టింగ్ మాజీ ఎంపీపీగా కొనసాగుతున్నారు. అయితే ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పెద్దతూప్ర గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం బీసీ మహిళలకు కేటాయించడంతో దిద్యాల జయమ్మ శ్రీనివాస్ తమ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా అంకం సుమలత రాజు యాదవ్ ను అభ్యర్థిగా బరిలో దింపారు. అయితే సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో బరిలో ఉన్న ఒకరిద్దరు అభ్యర్థులు ఒక్కో ఓటుకు 10 వేల నుండి 15 వేల వరకు చెల్లించినట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి ఓ పార్టీ అభ్యర్థి ఓటర్లకు 2 కోట్లకు పైగా డబ్బులు వెదజల్లినట్లుగా చెబుతున్నారు.ఈ తరుణంలో ఎన్నికల్లో అత్యధికంగా డబ్బులు పంచిన వారికి విజయం దక్కుతుందని అందరూ భావించారు. ఈ తరుణంలో రంగంలోకి దిగారు దిద్యాల శ్రీనివాస్ సోదరుడు లిమ్స్ ఆసుపత్రుల అధినేత డాక్టర్ రామరాజ్. అప్పటికే అభ్యర్థుల నుండి డబ్బులు తీసుకొని ఓటు వేయడానికి సిద్ధమైన ఓటర్ల మైండ్ ను వాష్ చేయడానికి డాక్టర్ రామ రాజ్ తన మెదడుకు పని చెప్పినట్లుగా తెలుస్తోంది. ఓటర్ల మైండ్ ను డైవర్ట్ చేయడానికి డాక్టర్ రామరాజ్ చక్రం తిప్పినట్లు తెలుస్తోంది.... ఫలితం ఒక్కో ఓటుకు 10 వేలు స్వీకరించిన ఓటర్లు సైతం తమ నిర్ణయాన్ని మార్చుకొని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అంకం సుమలత రాజు యాదవ్ కు సర్పంచ్ గా పట్టం కట్టినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మొత్తం మీద పెద్దతూప్ర పంచాయతీ ఎన్నికల పోరులో డాక్టర్ రామరాజ్ చక్రం తిప్పడంతో ఫలితం తారు మారైనట్లుగా పరిశీలకులు భావిస్తున్నారు.








# గ్రామానికి ఇచ్చిన హామీలన్నీ నెరవేస్తా గ్రామ సర్పంచ్ రాజా గారి రేణుక రాజాగౌడ్



రాయపోల్ మండలం, డిసెంబర్, 13,(నగర నిజం): వడ్డేపల్లి సర్పంచ్ గా గెలుపొందిన సందర్భంగా రాజా గారి రేణుక రాజా గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 321 ఓట్ల మెజారిటీతో గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం యువత నా గెలుపు కొరకు అహర్నిశలు శ్రమిస్తూ విజయం దిశగా నడిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నేను గ్రామానికి ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి ఒకదాని తర్వాత ఒకటి నెరవేరుస్తానని గ్రామ అభివృద్ధికై ప్రజల మధ్యలో ఉండి ప్రతి సమస్య నా సమస్య అనుకోని పనిచేస్తానని అన్నారు. గ్రామ అభివృద్ధిలో యువతకు మరియు ప్రతి నిరుపేద కుటుంబాలకు వచ్చిన సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని నా జీవితం ప్రజాసేవకే అంకితం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు

# లింగారెడ్డిగూడ డిప్యూటీ సర్పంచ్ అశోక్‌కు మీడియా మిత్రుల ఘన సన్మానం



షాద్ నగర్, 13 డిసెంబర్ (నగర నిజం) :ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం, ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడ గ్రామ డిప్యూటీ సర్పంచ్‌గా ఎర్రోళ్ల అశోక్ విజయం సాధించిన సందర్భంగా స్థానిక మీడియా మిత్రులు ఆయనను ఘనంగా సన్మానించారు. ప్రజల విశ్వాసంతో విజయం సాధించిన అశోక్‌కు అభినందనలు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎర్రోళ్ల అశోక్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. గ్రామ అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారంలో ఆయన క్రియాశీలక పాత్ర పోషిస్తారనే నమ్మకంతో గ్రామ ప్రజలు ఆయనకు మద్దతు తెలిపారని మీడియా మిత్రులు పేర్కొన్నారు.డిప్యూటీ సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ ఎలక్ట్రానిక్ మీడియా షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ప్రైమ్ 9 న్యూస్ ఆంజనేయులు గౌడ్, ఃఖీఐ న్యూస్ మర్చందర్ గౌడ్, జిఇఇ తెలుగు న్యూస్ ఖాజా పాషా (లడ్డు) పాల్గొన్నారు.

# కూకట్పల్లిలో గంజాయి, ఎండిఎంఏ పట్టివేత

**• రేణిగుంట యువకుడు**



అరెస్ట్కుత్బుల్లాపూర్, డిసెంబర్ 13 (నగర నిజం ప్రతినిధి):కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ పరిధిలో డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నాయనే సమాచారం ఆధారంగా ఎస్టీఎఫ్, డీ–టీమ్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి గంజాయి, ఎండిఎంఏ పట్టుకున్నారు. ఈ సందర్భంగా రేణిగుంటకు చెందిన అజయ్ (23) అనే యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.సమాచారం మేరకు పోలీసులు దాడి:భాగ్యలక్ష్మి మొబైల్ షాప్ సమీపంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం అందుకున్న సీఐ నాగరాజు ఆధ్వర్యంలోని ఎస్టీఎఫ్ సిబ్బంది తక్షణం స్పందించి ఆ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో అజయ్ అనే యువకుడు గంజాయి విక్రయిస్తున్నట్లు గుర్తించారు.డ్రగ్స్ స్వాధీనం:నిందితుడి వద్ద నుంచి పోలీసులు 100 గ్రాముల గంజాయి, 0.40 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అదనంగా అతడి వద్ద ఉన్న టూ వీలర్, మొబైల్ ఫోన్‌లను కూడా జప్తు చేశారు.కేసు ఎక్సైజ్ అధికారులకు అప్పగింత:సీఐ నాగరాజు తెలిపిన ప్రకారం, పట్టుబడిన నిందితుడిని, డ్రగ్స్‌ను, ఇతర వస్తువులను కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ ఎక్సైజ్ స్టేషన్ అధికారులకు అప్పగించారు. ఈ ఘటనపై మరింత దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.డ్రగ్స్ వ్యాపారంపై ఎస్టీఎఫ్ చర్య పట్ల స్థానికులు పోలీసులు చురుకుదనాన్ని అభినందించారు.

# తప్పిపోయిన రెండేళ్ల హేమంత్‌ను గంటలో తల్లిదండ్రుల చెంతకు చేర్చిన బాలానగర్ పోలీసులు




కుత్బుల్లాపూర్, డిసెంబర్ 13 (నగర నిజం ప్రతినిధి):తప్పిపోయిన రెండేళ్ల బాలుడిని కేవలం గంట వ్యవధిలోనే సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చిన ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. సాంకేతిక పరిజ్ఞానం, వాట్సాప్ గ్రూపుల సహకారంతో పోలీసులు చురుకుగా స్పందించడంతో ఈ ఘటన సానుకూల ముగింపు పొందింది.బాలుడు ఎలా తప్పిపోయాడు:బాలానగర్ గురుమూర్తి నగర్‌కు చెందిన మహేందర్ కుమారుడు హేమంత్ (2) స్థానిక పిల్లలతో ఆడుకుంటూ దారితప్పాడు. కొంతసేపటి తర్వాత గిరీనగర్ ప్రధాన రహదారిపై దిక్కుతోచక తిరుగుతుండగా, స్థానికులు గమనించి వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు.పోలీసుల వేగవంతమైన చర్య:సమాచారం అందుకున్న వెంటనే పెట్రోలింగ్ కారులో ఉన్న పోలీసులు ఖదీర్, రత్నం ఘటనాస్థలానికి చేరుకుని బాలుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సీఐ నర్సింహ రాజుకు వివరాలు తెలియజేశారు. హేమంత్ తల్లిదండ్రులను గుర్తించేందుకు పోలీసులు విస్తృతంగా ఆరా తీశారు. మొదట పరిసర ప్రాంతాల్లో ఫోటో చూపించినా ఫలితం లేకపోవడంతో, పోలీసులు కొత్త వ్యూహంగా బాలుడి ఫోటోను గిరీనగర్ పరిసర వాట్సాప్ గ్రూప్‌లలో పంపారు.వాట్సాప్ సహకారంతో గుర్తింపు:ఆ ఫోటోను చూసిన హేమంత్ తల్లిదండ్రులు తమ కుమారుడు అని గుర్తించి హుటాహుటిన బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. పోలీసులు బాలుడి వివరాలు ధ్రువీకరించిన అనంతరం క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు.పోలీసులకు కుటుంబ కృతజ్ఞతలు:తమ కుమారుడిని కేవలం గంటలో సురక్షితంగా అందించినందుకు హేమంత్ కుటుంబ సభ్యులు ఇన్స్పెక్టర్ నర్సింహ రాజు, సిబ్బంది ఖదీర్, రత్నం లకు కృతజ్ఞతలు తెలిపారు. వేగంగా స్పందించిన బాలానగర్ పోలీసుల చర్య పట్ల స్థానికులు ప్రశంసలు కురిపించారు.

# హోరాహోరి పోటీలో విజయంసయ్యద్ నగర్ సర్పంచ్ గా రూబీన అప్సర్



రాయపోల్ మండలం, డిసెంబర్, 13,(నగర నిజం): సయ్యద్ నగర్ గ్రామ స్థానిక సంస్థ ఎన్నికలలో హ్వారాహోరి పోటీలో ప్రత్యర్థి అభ్యర్థిపై ఒక్క ఓటు తో సర్పంచ్ గా గెలుపొందిన రూబీన అప్సర్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1 ఓటు తో మెజారిటీతో గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.నేను గ్రామానికి ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి ఒకదాని తర్వాత ఒకటి నెరవేరుస్తానని, గ్రామ అభివృద్ధికై ప్రజల మధ్యలో ఉండి ప్రతి సమస్య నా సమస్య అనుకోని పనిచేస్తానని అన్నారు. గ్రామ అభివృద్ధిలో యువతకు మరియు ప్రతి నిరుపేద కుటుంబాలకు వచ్చిన సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని నా జీవితం ప్రజాసేవకే అంకితం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# క్షార లక్సి ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదీ నాడు 2026 పైరోస్ న్యూ ఇయర్ బాష్




నాగోల్/నగర నిజం : క్షార లక్సి ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదీ నాడు 2026 పైరోస్ న్యూ ఇయర్ బాష్ కొత్తపేట్ న్యూ నాగోల్ లోని ఈషా కన్వెన్షన్ లో నిర్వహించబోతున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత రెండేళ్ల నుండి 31వ తేదీ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా ఆరోజు డీజే, లైవ్ బ్యాండ్, మాక్ టైల్స్, ఫుడ్ ఉంటాయని అన్నారు. సాయంత్రం 6:30 నుండి రాత్రి 12 గంటల వరకు ఈ న్యూ ఇయర్ బాష్ కొనసాగుతుందని తెలిపారు. వచ్చిన వాళ్ళకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బౌన్సర్లతో మంచి భద్రత సౌకర్యం కూడా ఉందని అన్నారు. కావున బుకింగ్స్ కోసం 8143719821, 80191 08717 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా కోరారు.

# కొత్తపేటలో వెనోర సీజన్:3 లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ ఘనంగా ప్రారంభం






కొత్తపేట, డిసెంబర్ 13, (నగర నిజం): కొత్తపేట శ్వేతా గార్డెన్స్ వేదికగా నిర్వహిస్తున్న వెనోర సీజన్: 3 (లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్) శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ఎగ్జిబిషన్‌ను బీజేపీ సీనియర్ నాయకురాలు నూకల పద్మా రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. మహిళల జీవనశైలి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ 13, 14 తేదీలలో రెండు రోజులపాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా నూకల పద్మా రెడ్డి మాట్లాడుతూ, ఇటువంటి లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్లు మహిళలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఒకే చోట విభిన్న రకాల ఉత్పత్తులు అందుబాటులో ఉండటంతో పాటు, మహిళా వ్యాపారులకు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం లభిస్తోందని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు శ్రీలత, వెంకీ మాట్లాడుతూ, ఈ వెనోర సీజన్: 3 ఎగ్జిబిషన్‌ను ప్రత్యేకంగా మహిళల అభిరుచులకు అనుగుణంగా రూపొందించినట్లు తెలిపారు. ఇందులో ఆకర్షణీయమైన సారీస్, డిజైనర్ డ్రెస్సెస్, కిడ్స్ వేర్, ఫ్యాషన్ యాక్సెసరీస్‌తో పాటు గృహోపకరణాలు కూడా అందుబాటులో ఉంచామని చెప్పారు. అదేవిధంగా సందర్శకులను ఆకట్టుకునేలా తంబోలా గేమ్స్ సహా పలు వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎగ్జిబిషన్ ప్రారంభ రోజు నుంచే మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై షాపింగ్‌తో పాటు వినోదాన్ని ఆస్వాదిస్తున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన సందర్శకులు ఎగ్జిబిషన్‌లోని వివిధ స్టాళ్లను సందర్శిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. కొత్తపేటతో పాటు పరిసర ప్రాంతాల మహిళలు కూడా ఈ కార్యక్రమానికి విశేషంగా తరలివచ్చారు. మొత్తంగా వెనోర సీజన్: 3 లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ మహిళలకు షాపింగ్, వినోదం, అవగాహన అన్నింటినీ ఒకేచోట అందించే వేదికగా నిలుస్తోంది. రెండు రోజులపాటు జరిగే ఈ ఎగ్జిబిషన్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# కీర్తి శేషులు శ్రీ గజ్వేల్ యాదమ్మ 3వ వర్ధంతి





గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్, 13,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని కీర్తిశేషులు శ్రీ గజ్వేల్ యాదమ్మ భర్త నరసయ్య జ్ఞాపకార్థం 3వ వర్ధంతి సందర్భంగా శ్రీ పార్థివేశ్వర స్వామి దేవాలయం గోశాల గడ్డి సహాయార్థం ఆవులకు ఒక వెయ్యి 20 రూపాయలు వారి కుమారుడు గజ్వేల్ సాయిలు అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలు, సుఖసంతోషాలు, కలగాలని ఆ భగవంతున్ని కోరుకోవడం జరిగింది.ఈ సందర్భంగా గజ్వేల్ సాయిలు ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు

# గ్రామాభివృద్దే ధ్యేయం గొట్లపల్లి గ్రామ నూతన సర్పంచ్ సలాం స్పష్టికరణ



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 13:: గ్రామాభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం గొట్లపల్లి గ్రామ నూతన సర్పంచ్ సలాం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయ తదితర రంగాలలో అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తానని తెలిపారు.ప్రజలకు మంచి పాలన అందించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.

# కోకట్ గ్రామాభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తా...

- **కోకట్ గ్రామ నూతన సర్పంచ్ రాజేందర్ రెడ్డి స్పష్టికరణ**



నగరనిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 13 ::::గ్రామాభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా యాలాల మండలం కోకట్ గ్రామ నూతన సర్పంచ్ రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయ తదితర రంగాలలో అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తానని తెలిపారు.ప్రజలకు మంచి పాలన అందించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.

# గాజీపూర్ గ్రామ అభివృద్దే నా లక్ష్యం గాజీపూర్ సర్పంచ్ పట్లోళ్ల హేమలత లాల్ రెడ్డి స్పష్టికరణ



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 13:::గ్రామాభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం గాజిపూర్ నూతనసర్పంచ్ పట్లోళ్ల హేమలత లాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయ తదితర రంగాలలో అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తానని తెలిపారు.ప్రజలకు మంచి పాలన అందించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.

# జయరాం తాండ గ్రామాభివృద్దే నా ధ్యేయం జైరామ్ తండా ఐ నూతన సర్పంచ్ సురేష్ స్పష్టికరణ



నగరనిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 13 :::గ్రామాభివృద్దే నా ధ్యేయంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం జై రామ్ తండా నూతన సర్పంచ్ సురేష్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయ తదితర రంగాలలో అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తానని తెలిపారు.ప్రజలకు మంచి పాలన అందించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.

కంద నెల్లి గ్రామాభివృద్దే నా లక్ష్యం నూతన కందనెల్లి తండా సర్పంచ్ ఆనంద్ నాయక్ స్పష్టికరణనగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 13:::తాండూర్:గ్రామాభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం కందనెల్లి తండా నూతన సర్పంచ్ రాథోడ్ ఆనంద్ నాయక్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయ తదితర రంగాలలో అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తానని తెలిపారు.ప్రజలకు మంచి పాలన అందించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన రమావత్ రవి నాయక్, యూత్ అధ్యక్షులు ఎన్ రవి







నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 13::: తాండూరు: వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం బిఆరఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు రమావత్ రవినాయక్, జై రామ్ తండా ఐ అనుబంధ గ్రామం దారుని వాగు తండ యూత్ అధ్యక్షులు ఎన్ రవి (అప్పి ) లు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు జరుగుతున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో జైరాం తండా ఐ సర్పంచ్ సురేష్, మాజీ ఉపసర్పంచ్ రాంచందర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాపుల పంపిణీలైన్స్ క్లబ్ అధ్యక్షుడు శరణబసప్పమున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి





నగరనిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 13 ::: తాండూర్ మున్సిపల్ లో పనిచేయుచున్న కార్మికులందరికీ తాండూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం క్యాపులను పంపిణీ చేశారు. చలికాలం దృశ్య కార్మికులు చల్లని చల్లలో పనిచేయుచున్నందున ఆరోగ్య సమస్యలు రాకుండా ఈ యొక్క క్యాప్ లను పంపిణీ చేస్తున్నట్లు లైన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు.ఈరోజు90 మంది కార్మికులకు పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు సాయంతో పాటు ఉచిత కంటి ఆపరేషన్లు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు అధ్యక్షులు శరణు బసప్ప తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు గౌరీ శంకర్, ఓం ప్రకాష్ సోమాని, బసనప్ప, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, జవాన్లు శ్రీనివాస్, సుభాష్ తదితరులున్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీకి తీరని లోటు కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంకటేష్ యాదవ్

- **అక్కారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గజ్వేల్ మండలం,**



డిసెంబర్,13,(నగర నిజం): గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సమక్షంలో అక్కారం గ్రామానికి చెందిన యువ నాయకుడు వెంకటేష్ యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు ప్రతి నిరుపేద కుటుంబానికి చేరుతున్నాయని నచ్చి కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగిందని అన్నారు. గజ్వేల్ నియోజక వర్గంలో తొలి విడత స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలలో అక్కారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గౌలికార్ శ్రీవాణి హనుమంతు కు మద్దతు పలికి గెలిపించడం జరిగింది. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలు దగ్గరుండి నెరవేరుస్తామని, గ్రామ అభివృద్ధికి ముందుండి తోడ్పడుతానని ప్రజాసేవలో అందరి ఆదరణ పొంది ముందుకు నడుస్తానని అన్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి వెంకటేష్ యాదవ్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసీ డైరెక్టర్ యాదగిరి, గ్రామ అధ్యక్షులు రాజు యాదవ్, గౌలి కార్ హనుమంతు, రామగౌడ్, దేవేందర్ రెడ్డి, భూపతిరెడ్డి ,కటకం రాకేష్, కటకం రాజు, మల్లప్ప, గంగయ్య, రమేష్, పోచయ్య ,మన్సూర్ ,తదితరులు పాల్గొన్నారు

# నూతన సర్పంచ్ గబ్రు చౌహన్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోవర్ధన్ గౌడ్



షాద్ నగర్, 13 డిసెంబర్ (నగర నిజం) :నందిగామ మండలంలోని చాకలి దానిగుట్ట తండా గ్రామపంచాయతీ ఎన్నికల్లో 318 ఓట్ల భారీ మెజారిటీతో నూతన సర్పంచిగా గెలుపొందిన గబ్రు చౌహన్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోవర్ధన్ గౌడ్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి దిశగా ప్రజల సహకారంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బాబు నాయక్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోడిచెర్ల తాండ నూతన ప్రజాప్రతినిధులకు ఘన సన్మానించిన మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి



షాద్ నగర్, 13 డిసెంబర్ (నగర నిజం) :కొత్తూర్ మండలం కోడిచెర్ల తాండలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పాల్గొని పూలమాలలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తాండల అభివృద్ధికి ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మంచి పాలన అందిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోడిచెర్ల తాండ కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ శ్రీవాణి రమేష్ గౌడ్లను ఘనంగా సన్మానించిన తాండూర్ 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు



నగరనిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 13 ::: వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని యాలాల మండలం జుంటిపల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా ఎన్నికైన శ్రీవాణి రమేష్ గౌడ్ లను తాండూర్ 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెహమూద్, దేవగారి రమేష్, రవీందర్ రెడ్డి, నీరటి రామలింగం తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం



# ఏడవ వార్డు ప్రజలకు గెలుపు అంకితం చేసిన పబ్బే శేఖర్



షాద్ నగర్, 13 డిసెంబర్ (నగర నిజం) :నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామపంచాయతీ ఏడవ వార్డు సభ్యుడిగా ఎన్నికైన పబ్బె శేఖర్ తన గెలుపుకు సహకరించిన వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ విట్టల్ ముదిరాజ్ ఆశీస్సులు, బంటారం మల్లేష్ గౌడ్ సహా బీఆర్ఎస్ నాయకుల సహకారం తనకు ఎంతో బలమైందని అన్నారు.అలాగే తన విజయంలో కీలక పాత్ర పోషించిన ఆత్మీయులు, ప్రియ బంధువులు, మిత్రులు మరియు ఏడవ వార్డు ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ గెలుపును పూర్తిగా ఏడవ వార్డు ప్రజలకు అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజాసేవే తన ధ్యేయమని, ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పబ్బె శేఖర్ హామీ ఇచ్చారు.సదా ప్రజా సేవలో కొనసాగుతానని, ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతానని ఆయన తెలిపారు.

# ఎస్.బి.పల్లిలో 'వృక్ష వివాదం' హాట్ టాపిక్



షాద్ నగర్, 13 డిసెంబర్ (నగర నిజం) :కొత్తూరు మండలంలోని ఎస్.బి.పల్లి గ్రామంలో చెట్ల నరికివేతకు సంబంధించిన వ్యవహారం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. అనుమతులు లేకుండా చెట్లు నరికారని ఆరోపిస్తూ ఉపసర్పంచ్‌తో పాటు కొందరు వార్డు సభ్యులు కలెక్టర్, జిల్లా సీఈవో, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శికి వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ చర్యపై గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ, ఇది పూర్తిగా హాస్యాస్పదమైన వ్యవహారమని వ్యాఖ్యానిస్తున్నారు.ఈ వివాదంపై ఇంటి యజమాని మల్లారెడ్డి వివరణ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే పంచాయతీ కార్యదర్శికి చెట్ల విషయమై సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఇంటి నిర్మాణాన్ని తిరిగి ప్రారంభించే క్రమంలోనే చెట్లను నరుకాల్సి వచ్చిందని, అందుకు తగిన కారణాలు ఉన్నాయని చెప్పారు. చెట్లపై హానికరమైన పురుగులు ఎక్కువగా ఉండటంతో నిర్మాణ కార్మికులకు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, అలాగే చెట్ల వేర్లు ఇంటి పునాదిలోకి చొచ్చుకుపోయాయని వివరించారు. గతంలోనూ గ్రామంలో ఇలానే హానికరమైన పురుగులు ఉన్న చెట్లను తొలగించిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు.నరికిన చెట్లకు ప్రతిగా నాలుగింతల మొక్కలను నాటుతానని, ఇంటి నిర్మాణం పూర్తైన అనంతరం అదే స్థలంలో కొత్త చెట్లను నాటుతానని మల్లారెడ్డి స్పష్టం చేశారు.ఇక గ్రామస్తులు ఈ వ్యవహారంపై స్పందిస్తూ, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యుల తీరుపై విమర్శలు గుప్పించారు. సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి చెందిన అసంతృప్తితోనే నిజానిజాలు తెలుసుకోకుండా ఇంటి యజమానిని బదనాం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ తరహా రాజకీయాలు గ్రామ అభివృద్ధికి ఏమాత్రం దోహదపడవని, మొత్తం వ్యవహారం హాస్యాస్పదంగా మారిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# అన్నదానం మహత్త్వం చాటిన మామిడి యుగంధర్ రెడ్డి



షాద్‌నగర్, 13 డిసెంబర్ (నగర నిజం) :అన్ని దానాల్లో అన్నదానం అత్యంత గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి మామిడి యుగంధర్ రెడ్డి తెలిపారు. నందిగామ మండల పరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో గురుస్వామి గిరీషన్ సతీషన్ నాయర్ ఆధ్వర్యంలో శనివారం స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కొత్తూరు మండలం పెంజర్ల గ్రామానికి చెందిన మామిడి భోజి రెడ్డి కుమారుడైన మామిడి యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మంది మాలధారణ చేసిన స్వాములకు అన్నప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబ సభ్యుల సమక్షంలో నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అయ్యప్ప స్వామి కృప తమ కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.స్వాములకు అన్నప్రసాదం వితరణ చేయడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని, గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏటా డిసెంబర్ 13న ఇదే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అన్నప్రసాద ప్రభువు మామిడి భోజి రెడ్డి, కుమారుడు మామిడి స్మరణీ యుగంధర్ రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు పూలమాలలు, షాలువాలు, తీర్థ ప్రసాదాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అన్నప్రసాద కమిటీ సభ్యులు వావిలాల హరి జీవన్, సురేందర్, నవాబ్ పేట శేకర్ గౌడ్, బుయ్యని మల్లేష్ గౌడ్, చించేటి కృష్ణ, బంట్రపు జంగయ్య గౌడ్, బి. కృష్ణ, కావలి మల్లేష్ యాదవ్, వడ్ల రాజ్ కుమార్ చారి, వెంకటేష్, ఆలయ పూజారి షణ్ముఖ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పేస్-2 ఎన్నికలలో భాగంగా డీఆర్‌సీ కేంద్రాలనుపరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ఐపిఎస్



నగర నిజం ప్రతినిధి డిసెంబర్ 13:::పేస్–2 ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్. శనివారం రోజు జిల్లాలోని పలు డీఆర్‌సీ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.పంచాయతీ ఎన్నికల దృష్ట్యా పకడ్బందీ ఏర్పాట్లు, భద్రతా చర్యలను సమీక్షించే లక్ష్యంతో ఈ పర్యటన చేపట్టారు.ముఖ్యంగా నవాబ్‌పేట్, మోమిన్‌పేట్, మార్పల్లి, కోట్‌పల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలోని డీఆర్‌సీ కేంద్రాలలో ఎస్పీ పర్యటించారు.ఈ సందర్భంగా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ఎన్నికల నిర్వహణ అధికారులు, పోలీస్ అధికారులతో సమావేశమై మాట్లాడారు. బ్యాలెట్ బాక్సుల పంపిణీ, తరలింపు మరియు తిరిగి భద్రపరిచే ప్రక్రియలపై ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు.ఈ కీలక ప్రక్రియలన్నీ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా, పటిష్టమైన భద్రత మధ్య జరిగేలా చూడాలని పోలీస్ అధికారులకు, ఇతర ఎన్నికల సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా రవాణా మార్గాలలో బందోబస్తు, కేంద్రాలలో పటిష్టమైన పోలీస్ పహారా మరియు ఎన్నికల సామాగ్రి భద్రతపై నిఘా ఏర్పాటుపై పోలీస్ అధికారులతో చర్చించి తగిన సూచనలు అందించారు.

# బీసీలను నయవంచన చేసిన మూడు పార్టీలు

- **బీసీ ఇంటలెక్చువల్ ఫోరం, బీసీ పొలిటికల్ ఫ్రంట్ తీవ్ర విమర్శలు**



హైదరాబాద్, డిసెంబర్ 13, (నగర నిజం): 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశంలో రాష్ట్రంలోని మూడు ప్రధాన రాజకీయ పార్టీలు మాటల్లో మద్దతు తెలుపుతూ, చేతల్లో మాత్రం నయవంచన చేశాయని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం, బీసీ పొలిటికల్ ఫ్రంట్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. బషీర్ ప్రెస్ క్లబ్‌లో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం బీసీ పొలిటికల్ ఫ్రంట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశానికి బీసీ పొలిటికల్ ఫ్రంట్ వైస్ చైర్మన్ ఎస్. దుర్గయ్య గౌడ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్, మాజీ ఐఏఎస్ టి. చిరంజీవులు, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్ గౌడ్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పి, బీసీ రిజర్వేషన్లను పక్కన పెట్టి సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తోందని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఎందుకు ప్రశ్నించడంలేదని వారు మండిపడ్డారు. బీసీల ప్రధాన సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే గ్లోబల్ రైజింగ్ సమ్మిట్, ఫుట్‌బాల్ వంటి కార్యక్రమాలను ముందుకు తెచ్చారని విమర్శించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమై 13 రోజులు గడుస్తున్నా, బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టడంలేదని ఆరోపించారు. మద్దతు ప్రకటించిన బీఆర్ఎస్, కమ్యూనిస్టులు సరైన ఒత్తిడి తేవడం లేదని, అమలు చేయాల్సిన బీజేపీ పార్టీ ఈ అంశానికి దూరంగా ఉన్నట్టుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును నైన్త్ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ టి. చిరంజీవులు మాట్లాడుతూ, 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పి ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. బీసీలకు ఏడాదికి రూ.20 వేల కోట్లు ఇస్తామని హామీ ఇచ్చి, రెండు సంవత్సరాల్లో కేవలం రూ.2,000 కోట్లు మాత్రమే ఇచ్చారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల కోసం యువకులు ఆత్మహత్యలు చేసుకున్నా ప్రభుత్వానికి చలనం లేదన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల మాదిరిగా బీసీ రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీజేపీ బీసీ వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని, బీసీ రిజర్వేషన్ల విషయంలో ముస్లింల సాకును ముందుకు తెస్తోందని విమర్శించారు. మహిళా బిల్లులో ముస్లింలను మినహాయించలేదని గుర్తుచేస్తూ, బీసీ రిజర్వేషన్లలో మాత్రమే ఎందుకు ఈ వాదన వస్తుందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీల విషయంలో ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, అంబాల నారాయణ గౌడ్, యెలికట్టే విజయ్‌కుమార్ గౌడ్, బైరు శేఖర్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం నాయకులు చామకూరి రాజు, బీసీ జనసైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేష్ గౌడ్, అవ్వరు వేణు, కేవీ గౌడ్, దామోదర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గోలి గిరి, నాగభూషణం, అనుమాస సుధాకర్, చెన్న శ్రీకాంత్ నేత, లింగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల సేవలు అభినందనీయం

- **కృష్ణ ఆదిత్య ఐఏఎస్ (ఇంటర్మీడియట్ బోర్డ్ సెక్రటరీ)**




హయత్ నగర్, డిసెంబర్ 13, (నగర నిజం) ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హయత్‌నగర్‌కు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు మరియు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు అందించిన సేవలు అభినందనీయమని ఇంటర్మీడియట్ బోర్డ్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య ఐఏఎస్ అన్నారు. కళాశాల విద్యాశాఖ మార్గదర్శకత్వంలో, కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. సురేష్ బాబు ఆదేశాల మేరకు ఈ నెల 10 నుంచి 13 వరకు రంగారెడ్డి జిల్లా కందుకూరు సమీపంలో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. సమ్మిట్‌కు విచ్చేసిన సాధారణ ప్రజలు, వివిధ కళాశాలలు మరియు పాఠశాలల విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడంతో పాటు, భోజన సమయాల్లో నిర్వాహకులకు సహకరించి వాలంటీర్లు సేవలు అందించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ఎన్‌సీసీ ఆఫీసర్ డా. ఎస్. ధనరాజ్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఇ. యాదగిరి రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. బి. నరసింహలతో పాటు విద్యార్థినీ విద్యార్థుల సేవలను కృష్ణ ఆదిత్య ఐఏఎస్ మరియు ఇతర అధికారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా సేవలందించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత గణేష్ గుప్తను మర్యాదపూర్వకంగా కలుసుకున్న కవ్వగూడ సర్పంచ్

- **కవ్వగూడ సర్పంచ్ ఇందిర ఈశ్వరయ్య ముదిరాజ్ తో పాటు కుమారుడు బాలు ముదిరాజ్ ను అభినందించిన గణేష్ గుప్తా**





రాజేంద్రనగర్,డిసెంబర్ 13(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని కవ్వగూడ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన కుక్కల ఇందిరా ఈశ్వరయ్య ముదిరాజ్ తో పాటు ఆమె కుమారుడు కుక్కల బాలు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, శంషాబాద్ మాజీ సర్పంచ్ ఆర్ గణేష్ గుప్తా ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కవ్వగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన కుక్కల ఇందిర ఈశ్వరయ్య ముదిరాజ్ ఘనవిజయం సాధించి సర్పంచ్ సీటును కైవసం చేసుకున్నారు. తల్లి కుక్కల ఇందిర ను సర్పంచ్ స్థానానికి నిలబెట్టి గెలిపించడంలో ఆమె కుమారుడు కుక్కల బాలు ముదిరాజ్ ఎంతగానో కృషి చేశారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ గా ఎన్నికైన కుక్కల ఇందిర తో పాటు ఆమె కుమారుడు కుక్కల బాలు ముదిరాజ్ శనివారం నాడు శంషాబాద్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నేత ఆర్ గణేష్ గుప్తాను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ గా విజయం సాధించిన ఇందిర ఈశ్వరయ్య ముదిరాజ్ తో పాటు కుక్కల బాలు ముదిరాజ్ ను గణేష్ గుప్తా ప్రశంసించారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి కవ్వగూడ గ్రామ ప్రజల మనసును దోచుకున్నారని ఆయన అభినందించారు. తల్లిని సర్పంచ్ గా గెలిపించుకోవడంలో బాలు ముదిరాజ్ చేసిన కృషి ఎనలేని గణేష్ గుప్తా ప్రశంసించారు.

# సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్ ను అభినందించిన గణేష్ గుప్తా

- **కాంగ్రెస్ సీనియర్ నేత గణేష్ గుప్తాను మర్యాదపూర్వకంగా కలుసుకున్న పాలమాకుల్ సర్పంచ్‌కోటేశ్వర్ గౌడ్ ను శాలువా కప్పి అభినందించిన గణేష్ గుప్తా**



రాజేంద్రనగర్,డిసెంబర్ 13(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాలమాకుల్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన కోటేశ్వర్ గౌడ్ ను కాంగ్రెస్ సీనియర్ నేత, శంషాబాద్ మాజీ సర్పంచ్ ఆర్ గణేష్ గుప్తా అభినందించారు. ఈ మేరకు కోటేశ్వర్ గౌడ్ కు ఆయన శాలువా కప్పి అభినందించారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాలమాకుల్ గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేసిన కాంగ్రెస్ శంషాబాద్ మండల ఉపాధ్యక్షుడు కట్కూరి కోటేశ్వర్ గౌడ్... 1100 పై చిలుకు ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అనుచర వర్గాన్ని విభేదించి కాంగ్రెస్ పార్టీ మద్దతుదారు అభ్యర్థి (రెబల్) గా పోటీ చేసిన కోటీశ్వర్ గౌడ్.... ఏకంగా 1100 పైచిలుకు ఓట్ల మెజార్టీతో అపూర్వ విజయాన్ని నమోదు చేశారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ గా విజయం సాధించిన కోటేశ్వర్ గౌడ్ శనివారం నాడు శంషాబాద్ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నేత ఆర్ గణేష్ గుప్తాను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ గుప్తాకు ఆయన శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మరోవైపు పాలమాకుల్ గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన కోటేశ్వర్ గౌడ్ కు గణేష్ గుప్తా శాలువా కప్పి అభినందించారు. హోరాహోరీగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కోటేశ్వర్ గౌడ్ భారీ విజయాన్ని సాధించి సర్పంచ్ సీటును దక్కించుకోవడం అభినందనీయం అన్నారు గణేష్ గుప్తా. ప్రజల ఆదరాభిమానాలతో సర్పంచ్ గా ఎన్నికైన కోటేశ్వర్ గౌడ్... ఐదేళ్లపాటు ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.

# బాలు ముదిరాజ్ ను అభినందించిన మాజీ కౌన్సిలర్ వెంకటేష్ ముదిరాజ్

- **కవ్వగూడ సర్పంచ్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించినందుకు అభినందనబాలు ముదిరాజ్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించిన వెంకటేష్ ముదిరాజ్**





రాజేంద్రనగర్,డిసెంబర్ 13(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని కవ్వగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా తల్లిని నిలబెట్టి గెలిపించుకున్న యువ నేత కుక్కల బాలు ముదిరాజ్ ను శంషాబాద్ మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ ప్రశంసలతో ముంచెత్తారు. కృషి పట్టుదలతో తల్లిని స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దింపి సర్పంచ్ గా గెలిపించుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ మేరకు బాలు ముదిరాజ్ కు మేకల వెంకటేష్ ముదిరాజ్ తో పాటు స్థానిక నేత పాండు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ పోరులో శంషాబాద్ మండలం లోని కవ్వగూడ గ్రామపంచాయతీకి కుక్కల ఇందిరా ఈశ్వరయ్య ముదిరాజ్ ను సర్పంచ్ బరిలో దింపి భారీ మెజార్టీతో గెలిపించుకున్నారు ఆమె తనయుడు కుక్కల బాలు ముదిరాజ్. ఈ నేపథ్యంలో బాలు ముదిరాజ్ కృషిని అభినందిస్తూ శనివారం నాడు ఆయనను ఘనంగా సన్మానించారు శంషాబాద్ లోని సిద్ధాంతి మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్. ఈ మేరకు శనివారం నాడు కుక్కల బాలు ముదిరాజ్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మరోవైపు కవ్వగూడ సర్పంచ్ గా ఎన్నికైన కుక్కల ఇందిరా ఈశ్వరయ్య ముదిరాజ్ ను సైతం మేకల వెంకటేష్ ముదిరాజ్ అభినందించారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఇమ్ముల్ నర్వ గ్రామ ఉప సర్పంచ్‌గా సిరాజ్ ఘన విజయం, గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు



షాద్ నగర్, 13 డిసెంబర్ (నగర నిజం) : కొత్తూరు మండలంలోని ఇమ్ముల్ నర్వ గ్రామంలో గ్రామ ఉప సర్పంచ్ పదవికి జరిగిన ఎన్నికల్లో సిరాజ్ ఘన విజయం సాధించారు. పోటీలో భాగంగా తన ప్రత్యర్థిపై 86 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.ఈ సందర్భంగా గ్రామస్తులు సిరాజ్‌ను అభినందిస్తూ, గ్రామాభివృద్ధికి ఆయన నాయకత్వం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందిస్తానని సిరాజ్ తెలిపారు.ఈ విజయం తనకు మరింత బాధ్యతను పెంచిందని, గ్రామ అభ్యున్నతికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న సర్పంచ్ అభ్యర్థి పడకంటి శేఖర్ గౌడ్ఆశీర్వదించండి..

**• గెలిపించండి అంటూ జోరుగా ప్రచారంమాల్ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామాల్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్ళడమే తమ లక్ష్యంబ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తిమాల్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పడకంటి శేఖర్ గౌడ్**





ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 13 ( నగరనిజం ) : యాచారం మండలం మాల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పడకంటి శేఖర్ గౌడ్ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. తమను గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. మాల్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల పరిధిలోని మాల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పడకంటి శేఖర్ గౌడ్ మద్దతు దారులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పడకంటి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ... గ్రామంలో మహిళలు, యువకులు గ్రామస్తులు తమకు పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారని అన్నారు. ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. నిరుపేద కుటుంబాలల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇతరుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రజలకు సేవ చేసుకుంటూ గ్రామాభివృద్ధికి కృషి చేయడమే తమ ధ్యేయమని అన్నారు. ఆశీర్వదించి గెలిపిస్తే.. గ్రామంలో కనీస సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. సీసీ కెమెరాలు, అంతర్గత మురికి కాలువలు, సీసీ రోడ్లు, విద్యుత్ దీపాలు, మంచినీటి సరఫరాను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, ఫించన్లు మంజూరుకు కొరకు కృషి చేస్తానని తెలిపారు. విద్యాభివృద్ధికి కోసం ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తానన్నారు. పదవి కోసం రాలేదని.. ప్రగతి కోసం వచ్చానని పేర్కొన్నారు. ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. నిస్వార్ధంగా గ్రామ ప్రజలకు సేవలు అందిస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తానని స్పష్టం చేశారు. తాను గ్రామ ప్రజల ఆశీస్సులతో సర్పంచ్ గా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. కావున గ్రామ ప్రజలంతా బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. మాల్ గ్రామ ప్రజలంతా నిండు మనస్సుతో, చల్లని దీవెనలతో ఆదరించి.. ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రచారంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ దివకొండ దామోదర్ రావు ను కలిసిన రాచమల్ల సురేష్‌రాజ్యసభ సభ్యుడిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న కాంగ్రెస్ నేత సురేష్



రాజేంద్రనగర్,డిసెంబర్ 13(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత రాచమల్ల సురేష్ రాజ్యసభ సభ్యులు, నమస్తే తెలంగాణ దినపత్రిక చైర్మన్ దివకొండ దామోదర్ రావు ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. శనివారం నాడు హైదరాబాద్ లోని రాజ్యసభ సభ్యుడు దివకొండ దామోదర్ రావు ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు కాంగ్రెస్ సీనియర్ నేత రాచమల్ల సురేష్. రాజ్యసభ సభ్యుడు దివకొండ దామోదర్ రావు తో రాచమల్ల సురేష్ కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయన దామోదర్ రావు ను మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.

# చేగూర్ ఉమ్మడి గ్రామంలో అయ్యప్ప స్వాములకు అల్పాహారం ఏర్పాటుచేసిన ఉపసర్పంచ్ ఆవుల శివశంకర్





షాద్ నగర్, 13 డిసెంబర్ (నగర నిజం) :చేగూర్ ఉమ్మడి గ్రామంలో అయ్యప్ప స్వాముల భక్తుల కోసం ఉప సర్పంచ్ ఆవుల శివశంకర్ ఆధ్వర్యంలో అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేగూర్ సర్పంచ్ మంకాల శ్రీశైలం పాల్గొని భక్తులతో కలిసి స్వామి దర్శనం చేసుకున్నారు.అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్న భక్తులకు ఇలాంటి సేవలు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుయ్యని మల్లేష్, గౌడ్, వడ్ల శ్రీనివాస్ చారి, గుండాల శ్రీనివాస్, రియల్ ఎస్టేట్ వ్యాపారి సర్వోత్తమ్ రెడ్డి, బంటారం ప్రదీప్ గౌడ్, ఆవుల బుగ్గేష్, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ ఫైన్ ఆర్ట్స్ యోగ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రథమ వార్షికోత్సవం

**• ప్రపంచ శాంతి పురస్కారాల కార్యక్రమంలో ముఖ్య అతిథి సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ శుభాశీస్సులు**









హైదారాబాద్,డిసెంబర్ 13, నగర నిజం:చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభ ఆవరణం వెంకట కళా దీక్షితులు వేదికపై గ్లోబల్ ఫైన్ ఆర్ట్స్ యోగ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ప్రపంచ శాంతి పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మల్లెపూల వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి వివిధ రంగాలలో సేవ చేస్తున్నటువంటి వారికి సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేసి కళాకారులను గుర్తించి మరియు మల్టీ టాలెంట్ చిన్నారులకు అలాగే గ్లోబల్ బెస్ట్ కపుల్స్ అవార్డులను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దైవజ్ఞ శర్మ బిజెపి నేషనల్ నాయకులు శ్రీరామోజీ మరియు శ్రీమతి అపర్ణ మిస్ యూనివర్స్ మలబార్ గోల్డ్ ఫేమ్ సృజన మరియు విజయ చిత్ర సంపాదకులు గుర్రం విజయకుమార్ గోరస జయ రంగస్థల నటుడు నాగేంద్ర వ్యాఖ్యాతగా సభ ప్రాంగణాన్ని తన ఆధీనంలో తీసుకొన శ్రీమతి కృష్ణవేణి సమన్వయకర్తగా డాక్టర్ రాధిక కార్యక్రమంలో పాల్గొన్నారు అలాగే కార్యక్రమానికి కరోక సహకారం అందించిన స్వరవిహార సంస్థ వ్యవస్థాపకులు ద్రోణం రామ్ చక్కగా కళాకారులకు మంచి మంచి పాటలను ఎంపిక చేయడం వారిని స్టేజిపై పాడించి కార్యక్రమానికి ముఖ్య నాయకుడుగా నిలిచాడు అలాగే తిరుపతి నుండి విచ్చేసిన నారా చంద్రబాబు నాయుడు గారి వాయిస్ ని మిమిక్రీ చేయగల బుడ్డోడు విచ్చేసి కార్యక్రమంలో మిమిక్రీ తో అందర్నీ ఆనందపరిచాడు మరియు కూచిపూడి డాన్స్ ముఖేష్ణ శ్రీ చాలా చక్కగా ప్రదర్శినిచ్చారు అలాగే కార్యక్రమంలో గ్లోబల్ పీస్ అవార్డ్స్ మరియు బెస్ట్ కపుల్స్ మిస్టర్ ఇండియా. మిస్ ఇండియా. వివిధ రంగాలలో రాణిస్తున్నటువంటి చిన్నారులకు గ్లోబల్ కిడ్స్ వర్డ్స్ ప్రధానం చేయడం ఈ అవార్డ్స్ తో పాటు వారు కూడా సమాజంలో సేవ చేయాలని శర్మ గారు సూచించారు అలాగే రామోజీ గారు మాట్లాడుతూ సమాజంలో వినోదం ఫ్యాషన్ షోల ద్వారా దొరుకుతుంది కాబట్టి రాబోయే రోజుల్లో మరింత సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు కార్యక్రమంలో సమాజంలో స్త్రీ పాత్ర గురించి ప్రసంగించారు అలాగే కార్యక్రమంలో సినీ రచయిత ఉపాధ్యాయురాలుగా సేవలందించి మరియు సినీ ప్రపంచంలో రాణిస్తున్నటువంటి రామలక్ష్మి అనకాపల్లి వారు కూడా పీస్ అవార్డు అందుకున్నారు. గ్లోబల్ చైర్మన్ డాక్టర్ మల్లెపూల వెంకటరమణ మాట్లాడుతూ పురస్కారం ముఖ్య ఉద్దేశం భారతదేశ శాంతియుతంగా ఉండాలని శ్రీ నరేంద్ర మోడీ గారు నా ప్రయత్నం చేస్తున్నారు ఆయన అడుగుజాడల్లో మనం కూడా నడవాలని ఉద్దేశంతో దేశం మొత్తం శాంతియుతంగా ఉండాలని సంకల్పం తో ప్రపంచ శాంతి పురస్కారాలు అందుకున్న ప్రతి ఒక్క అవార్డు గ్రహీత పదిమందికి తెలియపరచాలి అలాగే బెస్ట్ కపుల్స్ అవార్డు గ్రహీతలు సమాజంలో స్త్రీలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఉద్దేశంతో ఈ పురస్కారం అందుకున్నారు. భావి భారత పౌరులు దేశానికి వెన్నుముక లాంటి వారు కూడా రాబోయే రోజుల్లో సమాజంలో బాధ్యత గా క్రమశిక్షణతో వారు కూడా రాబోయే రోజుల్లో మరింత బాధ్యత గా వ్యవహరించాలని వారికి గ్లోబల్ కిడ్స్ అవార్డ్స్ అందజేయడం జరిగింది అనంతరం కార్యక్రమం పాటల పూదోట కార్యక్రమంలో ఆనంద రాజ్ లక్ష్మి పాత్ర పద్యాలను శ్రీమతి నాగమణి మంచి గాత్రం ప్రదర్శించారు తర్వాత రమేష్ కూడా చక్కని పాటలను ఆలపించారు అలాగే సౌభాగ్య లక్ష్మి సుజాత ఠాగూర్. డాక్టర్ కె విగ్నేశ్వర ప్రసాద్ మంచి పాటలను పాడి వినిపించారు అలాగే బెస్ట్ కపుల్స్ అవార్డును అందుకున్నారు మల్టీ టాలెంటెడ్ అవార్డ్స్ గీతాంజలి. సత్య అంజలి ఇరువురు కూడా అవార్డ్స్ అందుకున్నారు. అలాగే జిల్లా సుధాకర్ దంపతులు రాంనగర్ ప్రవీణ్ దంపతులు కపుల్స్ అవార్డ్స్ భానోదయ వ్యవస్థాపక అధ్యక్షులు భానుమూర్తి అవార్డును అందుకోవడం చాలా సంతోషం ఈ కార్యక్రమాన్ని లైవ్ టీవీ ద్వారా వీక్షించిన ప్రేక్షకులకు ప్రత్యేక కృతజ్ఞతలు విచ్చేసిన అవార్డు గ్రహీతలకు సింగర్స్ కు ఫ్రంట్ అండ్ మీడియా ఎలక్ట్రానిక్స్ మీడియా పత్రికా రిపోర్టర్లకు ప్రత్యేక అభినందనలు తెలియపరిచారు ముందు ముందు రాబోయే రోజుల్లో మా సంస్థ చిన్న మొక్క నుండి వృక్షంగా ఎదగడానికి దోహదపడాలని వెంకటరమణ సూచించారు పురస్కారం అందుకున్న వారు సమాజంలో వారిపై మరింత బాధ్యత పెరిగిందని రాబోయే రోజుల్లో అందరు శాంతియుతంగా ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతదేశం ఉండాలని మనం కూడా పౌరులుగ మన బాధ్యత నిర్వహించాలని ప్రసంగించారు అనంతరం జనగణమనతో ముగింపు పలికారు.

# సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం గ్రౌండ్ లో ఘనంగా రివైవ్ చర్చ్ క్రిస్మస్ వేడుకలు



సరూర్నగర్/ నగర నిజం: సరూర్నగర్ ఇండోర్ స్టేడియం గ్రౌండ్ లో రివైవ్ చర్చ్ వ్యవస్థాపకులు మోజెస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఎంతో కనుల పండుగగా నిర్వహించారు. ఈ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధుయాష్కి గౌడ్, జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, జైపాల్ రెడ్డి పాల్గొని అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రివైవ్ చర్చ్ వాళ్లు ఇలాగే ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. మ్యూజిక్ నైట్ లో భాగంగా సంస్కృతిక కార్యక్రమాలు, స్కిట్స్, డీజే ఆటలు, నృత్యాలు, లైవ్ బ్యాండ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రివైవ్ చర్చ్ వ్యవస్థాపకులు మోజెస్ మాట్లాడుతూ తమ ఆహ్వానం మేరకు ఇక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఆ యేసు గొప్పతనాన్ని వివరిస్తూ సువార్తను అందించారు. అనంతరం ఎల్బీనగర్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ హానరబుల్ అండ్ ఫౌండర్ బిషప్ డాక్టర్ ఎమ్ ఎస్ దయానంద్ మాట్లాడుతూ రివైవ్ చర్చ్ వాళ్ళు ఇలాగే ప్రతి సంవత్సరం క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని కోరారు.అందరు బాగుండాలని ఆ ఏసు ను ప్రార్థించారు. అనంతరం దైవ సేవకులకు బట్టల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దైవజనులు, దైవ సేవకులు, విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.